"మిమ్మల్ని బాస్ పిలుస్తున్నారు సార్!" — సేల్సు మేనేజరు గది నుండి తన సీటుకి పోతూ చెప్పివెళ్లింది డెల్లా — మా సేల్సు మేనేజర్ కాన్ఫిడెన్షియల్ స్టెనో.

# సీనియర్

డి.జి.కె.

నన్ను "సార్!" అని సంభోదించవలసి వచ్చినప్పుడల్లా ఆమె ముఖంలో మారే రంగులు చూడడం నాకు సరదా.

స్టెనో అంటే ఏ పద్దెనిమిదేళ్ల పడుచు పిల్లో అనుకునేరు. అందులోనూ పేరు డెల్లా అనగానే ఏ మిసిస్కర్లు అమ్మాయినో ఊహించుకొనే ప్రమాదం కూడా లేకపోలేదు. కాని మా డెల్లా 52 సం. ల వయస్సుతో, 25 సం. ల సర్వీసు, నిండైన ఆకారంతో ఆ ఆఫీసుకే అధికారిణిలా ఉంటుంది. కంపెనీ ఇంగ్లీషువారి యాజమాన్యంలో ఉండగా సర్వీసులో చేరిన డెల్లా నావంటి కుర్ర ఆఫీసర్లను "సార్" అని పిలవాలంటే మహా బాధపడి పోతుంది. అవకాశం దొరికినప్పుడల్లా ఆ గార్వకాలపు ఇంగ్లీషు ఆఫీసర్లతో మమ్మల్ని పోల్చి హీనపర్చడం, అటువంటి పేమా సాహిబుల వద్ద పనిచేసిన తను నావంటి సర్కారు వద్ద పని చేయవలసి రావడం తన దౌర్భాగ్యమని నెత్తి కొట్టుకోవడం ఆమెకు హాబీ. డెల్లా వంటి వారు పాత స్మృతులలో బతుకుతూ, మార్పును హర్షించలేక, మారే లోకంతో మారలేక, తాము బాధపడుతూ ఇతరులను బాధపెట్టే 'నిన్నటి' మనుష్యులు. వాళ్లపై జాలిపడవలసిందేతప్ప మనం చేయగలిగిందేమిలేదు.

ఆలోచనల నుండి తేరుకొని గబగబా నడిచాను సేల్సుమేనేజరు గదిలోకి.

మా సేల్సు మేనేజరు మలహోత్రాకి మహాఉంటే ముప్పయి అయిదేళ్లు ఉంటాయేమో. అమెరికాలో బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్ అండ్ సేల్సుమెన్ షిప్‌లో ఎడ్వాన్స్‌డ్ ట్రెయినింగ్ పూర్తిచేసి ఇండియాకు తిరిగి వచ్చి మూడు నాలుగు సంవత్సరాలు అయి ఉంటుంది. ఈ కొద్ది కాలంలోనే అతను సంపాదించుకున్న పేరు ప్రతిష్టలు చూసి రోజురోజుకీ మార్కెట్‌లో వెనకబడిపోతున్న మా కంపెనీవాళ్లు ఎన్నో సౌకర్యాలూ, ఇంకెన్నో అధికారాలూఇచ్చి ఏరికోరి తెచ్చుకున్నారు సేల్సుమేనేజర్‌గా.

జాయినవుతూనే సేల్సు డిపార్ట్‌మెంట్ సెటప్ మార్పుచేయడం ప్రారంభించాడు మలహోత్రా. ఆ మార్పులలో ఒకటి ఇదివరకు లేని అసిస్టెంట్ సేల్సుమేనేజర్ పదవి సృష్టి, దానికి నా ఎన్నిక.

ఇంజనీరింగ్ డిగ్రీ తీసుకొని మెయిన్‌టెనెన్సు ఇంజనీరుగా పదేళ్లపాటు పనిచేసిన నేను "సేల్సు"లో పడడంకూడా వింతగానే జరిగింది. ఏదో పై అధికారితో మాటమీద మాటవచ్చి ఉద్రేకంలో ఉద్యోగాన్ని వదులుకున్న నాకు మర్నాడు పేపరు తిరగేస్తుంటే ఈ కంపెనీవాళ్ల ఎడ్వర్టయిజ్‌మెంట్ కనిపించడం; ఖాళీగా ఉన్నానుకదా అని నేను ఊరికే ఒక అప్లికేషన్ వ్రాసి పడివేయడం, పదిహేను రోజుల్లో ఇంటర్వ్యూ జరగడం, మరొక పదిహేను రోజుల్లో ఎపాయింట్‌మెంట్ ఆర్డరు చేతికి రావడం జరిగింది.

ఆ ఆర్డర్ చూసి నా కళ్లను నేనే నమ్మలేక పోయాను. వాళ్లా ప్రకటనలో ఇంజనీరింగు డిగ్రీ ఉన్నవాళ్లు కావాలని వేసినా, అసలు సేల్సులో ఓనమాలురాని నన్ను సెలక్టు చేసుకోవడం నాకే అసమంజస మనిపించింది.

అమాటే చెప్పాను మలహోత్రాతో జాయినవడానికి వచ్చిన రోజున. దానికి అతని సమాధానం—"మిస్టర్ రావ్! మన కంపెనీకి ఉన్న ఏజన్సీలన్నీ ఇంజనీరింగ్ గూడ్సే. వాటిని అమ్మడానికి బాగా అనుభవమున్న సేల్సు ఇంజనీర్లు కంపెనీలో లేకపోలేదు. అయితే వాళ్లు ఎంత సేపూ మనం అమ్ముతున్న సామాన్లను 'సేల్సు దృష్టి'తోనే చూడడానికి అలవాటు పడిపోయారు. అలా కాకుండా దానిని నిజమైన ఇంజనీరుగా చూసి దానిలోని మంచిచెడ్డలను నిష్పక్షపాతంగా నాకు తెలియజెయ్యగలిగే మనిషికావాలి నాకు. అందుకే మిమ్మల్ని సెలక్టు చేసుకున్నాను. చెడ్డ వస్తువునికూడా మంచిదానిగా అమ్మివేయగలను నేను. గాని అది నిజంగా మంచిదా కాదా అన్న విషయం నాకు మాత్రం తెలిసి ఉండాలి. అది చాలా అవసరం."

అలా ప్రారంభమయింది నా కొత్త జీవితం.

ఉద్యోగంలో జాయినవుతూనే మలహోత్రా నాకు అప్పచెప్పిన పని — కంపెనీ అమ్ముతున్న అన్ని సామాన్లనూ జాగ్రత్తగా పరిశీలించి వాటి మంచి చెడ్డలపై రిపోర్టులు తయారు చేయడం.

ఆ పనితో మొదటి ఆరు నెలలూ ఆఫీసులోనే గడిపి, ఆ తర్వాత మెల్లిగా ఫీల్డువర్కు ప్రారంభించిన నాకు మూడు నాళ్లలోనే మొగంమొత్తింది.

నీతికీ, నిజాయితీకీ ఈ లైనులో విలువ తక్కువ. ఏవేవో కబుర్లుచెప్పి ఆర్డర్లు సంపాదించుకోడానికి ఆరాటమేగాని, చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని చూసే వారు అరుదు. ఒక డిసిప్లైన్డ్ లైఫ్‌కి అలవాటు పడిపోయిన నాకు ఈ లైనులోని అవకతవకలు చూస్తే అసహ్యం వేసింది.

ఇందులో నాకు రాణింపు లేదనిపించింది.

ఆ మాటే మలహోత్రాతో చెప్పి నన్ను రిలీవ్ చేసెయ్యమన్నాను. గాని అతను నన్ను వారిస్తూ మరికొన్ని రోజులపాటు పనిచేసి చూడమనీ, అప్పటికీ ఈ లైన్‌కి అలవాటు పడలేకపోతే వేరే ఉద్యోగం చూసుకొని ఇది మానివేయ వచ్చుననీ నచ్చ జెప్పాడు.

ఆ మాటలు సమంజసంగానే తోచాయి నాకు. సరేనని బుర్రఊపి ఈజీవితానికి అలవాటుపడడానికి ప్రయత్నిస్తూ, ఇతరత్రా ఉద్యోగాన్వేషణకూడా మొదలు పెట్టాను.

## 2

"కమిన్ మిస్టర్ రావ్!"—ఏవో పేపర్లు దీక్షగా చదువుకుంటున్న మలహోత్రా తలుపు చప్పుడుకి తలెత్తిచూసి నన్ను ఆహ్వానించాడు కూర్చోడానికి కుర్చీ చూపిస్తూ.

"ఎందుకో పిలిచారట?" అన్నాను కూర్చుంటూ.

"అవును. మీరు ఆ మధ్య 'హిల్‌మెన్' ఫాన్లపై తయారుచేసిన రిపోర్టు చదివాను. చాలా ఘాటుగా వ్రాశారే"—అన్నాడు మలహోత్రా చిన్నగా నవ్వుతూ.

"అవును సార్! మన ఏజన్సీలన్నింటిలోకీ చెత్త ది అదే. ఏదో వాళ్ల కంపెనీపేరు మీదా, మన కంపెనీ పేరు మీదా ఆ ఫాన్లు అమ్మ

ు పోతున్నాయి గాని వాటి విలువ మాత్రం
'న్యం''—నా సమర్థన.
విరగబడి నవ్వాడు మలహోత్రా.
''వెల్! వెల్! వెల్ ! మీకు చాలా కోపంగా
ప్లట్టుందే ఆకంపెనీ మీద. ఇంతకీ మిమ్మ
ప్పుడెందుకు పిలిపించానో తెలుసా? ఆ'హిల్
న్' ఫాన్సు వాళ్లు ఒక కొత్త మోడలురిలీజు
స్తున్నారట మార్కెట్‌లో. తత్సందర్భంగా
ల్ ఇండియా డీలర్స్ కాన్ఫరెన్సు ఒకటి
ర్పాటు చేశారు కలకత్తాలో. దానికి మన
ంపెనీ ప్రతినిధిగా మీరు వెళ్లాలి''
''నేనా?—ఏమిటిసార్ మీరనేది? ఇలాంటి
న్ఫరెన్సుల సంగతి నా కేమీ తెలియదే.
ందులోనూ ఆ ఫాను, ఆ కంపెనీ వాళ్ల
'రణి నాకు బొత్తిగా నచ్చలేదు. అటువం
ప్పుడు నేనా కాన్ఫరెన్సుకి వెళ్తే ఏమి
'డవలు బయల్దేరతాయో, ఎందుకుసార్ ఈ
'డవంతా? ఇంకెవరినైనా పంపిద్దురూ''—
న్నాను కంగారుగా.
''డోన్ట్‌వర్రీ మిస్టర్ రావ్! మీరువాటికి
లవాటు పడాలి. మరేంభయపడకండి. మీకు
ళాతోస్తే అలా మాట్లాడండి. శంకరన్‌ని
ర్యంగా ఎదుర్కొండి''—అన్నాడు
లహోత్రా.

# జీ ని య స్

''శంకరన్ ఎవరుసార్ ?''
''శంకరన్ ఆ కంపెనీ మార్కెటింగ్ డైరక్టరు. విపరీతమైన అహంభావి. 50 సంవత్సరముల బ్రహ్మచారి. తన జీవితాన్నే కంపెనీకి అంకితంచేసి దాని బాగుకోసం రాత్రింబగళ్లూ పాటు పడతాడు. గాని తన కరుకుదనంవల్లా, అహంకారంవల్లా అందరికీ చెడ్డవాడయాడు. తనంత తెలివైనవాడూ, తన కంపెనీ అంత గొప్ప కంపెనీ ఈ ప్రపంచంలోనే లేవని అతని ధృఢ నిశ్చయం. ఆ నిశ్చయాన్ని ఎవరైనా కదల్పజూస్తే కరవవస్తాడు. ఇంతెందుకూ మీరే చూస్తారుగా రెండు రోజుల్లో. సరే? ఇకమీరు వెళ్లవచ్చు. మీ టిక్కట్లు వగైరా రిజిర్వేషన్లు డెల్లా ఈ పాటికి ఏర్పాటుచేసే ఉంటుంది''—అంటూ నన్ను బయటకు పంపించారు మలహోత్రా.
శంకరన్ పై మలహోత్రా వ్యాఖ్యానాలు వినగానే నాకు మరింత మతి పోయింది. అటువంటి వ్యక్తిని ఎలా ఎదుర్కోవడమా అని బెంగపడుతూ నాసీటు చేరుకున్నాను.




## 3

కాన్ఫరెన్సు కలకత్తాలోని ఒక పెద్ద హోటల్లోనే ఏర్పాటు చెయ్యబడింది. వచ్చిన డెలిగేట్సు అందరికీ లాడ్జింగు కూడా ఆ హోటల్లోనే ఏర్పాటు చేశారు. ఏర్పాట్లన్నీ చాలా ఆర్భాటంగానే జరిగాయి. డెలిగేట్సు కూడా చాలామంది వచ్చారు.

అందరినీ కాన్ఫరెన్సు హాలు గుమ్మం దగ్గరే రిసీవ్ చేసుకొని తనను తాను పరిచయం చేసుకుంటున్నాడు శంకరన్. ఆరడుగుల పొడుగుతో, చక్కటి శరీరచ్ఛాయతో చూడగానే అందగాడని పించాడు. అతనిమాట తీరులో, హావభావ ప్రకటనలలో మంచి నటుడి లక్షణాలు కన్పించాయి. అయిదు నిమిషాలలోనే అంచనా కట్టగలిగాను అతని స్వభావాన్ని. సర్కస్‌లోని రింగు లీడర్‌లా ఆకర్షణ అంతా తనమీదే కేంద్రీకృతమయి ఉండేందుకు ఎప్పుడూ హడావుడి చేస్తూ ఉండేరకం. అతని కళ్లల్లో కొట్టవచ్చినట్టు కన్పిస్తోంది అహంభావం. చేష్టల్లో ప్రతిబింబిస్తోంది అధికార దర్పం.

కాన్ఫరెన్సు హాల్లో అడుగు పెడుతూనే ఆ హాలు నిండా అలంకరించి ఉన్న కొత్త మోడలు ఫాన్లు చూడడం,అది చూస్తూనే నా ఉత్సాహమంతా చచ్చిపోవడం జరిగింది. ఆ కొత్త మోడలు ఫానులో కొత్తదనమేమీ కనిపించలేదు నాకు.

అందరూ ఆసీనులయాక స్టేజి ఎక్కి ఉపన్యాసం ఇవ్వడం మొదలు పెట్టాడు శంకరన్. అరగంటసేపు అనర్గళంగా సాగిన ఆ ఉపన్యాస సారాంశం—''ఆ కొత్త మోడల్ ఫాన్ వాళ్ల కంపెనీ ఎన్నో సంవత్సరాల రిసెర్చిపై ఆధారపడి తయారు చేసిందనీ, చూడడానికి పాతదానిలాగే ఉన్నా ఇది దానికన్నా ఎన్నో రెట్లు గొప్పదనీ. అన్ని రెట్లు గొప్పదయినా ఖరీదులో మాత్రం 50 రూపాయిలే ఎక్కువనీ, డీలర్లందరూ ఇదివరకటి వలెనే కంపెనీతో సహకరించి ఈ కొత్త ఫాన్‌ని మార్కెట్‌చేసి, కంపెనీకి లాభాలు చేకూర్చి తాము లాభం పొందాలని.''
అందరూ చప్పట్లు కొట్టారు జోరుగా. స్టేజి దిగిపోయాడు శంకరన్ ఒక గొప్ప

ర్శనాన్ని ఇచ్చిన ఆర్టిస్ట్సులా ఠీవిగా, ందాగా, గర్వంగా.

కొత్త మోడలు గుణగుణాలని వర్ణించిన ర్లు అందించబడ్డాయి అంతలో డెలిగేట్లం


సి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బల హీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, ... ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

SUVARNA

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి.గోపాలాచార్యుల వారి

జీవామృతం

1898 మొదలు ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

మద్రాసు—17

మూలశంకకు త్వరగా నమ్మకమైన పైడక్సా విరేచనముతో చికిత్సను పొందండి —శస్త్రచికిత్స అవసరములేదు!

Bensons-2141.TEL


# జీనియస్

దరికి. ఆతృతగా చదవడం మొదలుపెట్టాను. వాళ్లు ఎన్నో సంవత్సరాల రిసెర్చిపై ఆధార పడి చేశామన్న ఆ మార్పుల వివరాలు చదువు తుంటే నాకు నవ్వు వచ్చింది. అవన్నీ చాలా ప్రాథమికమైనవీ, డీలర్లందరూ ఎన్నో రోజులుగా అడుగుతున్నవీను. ఇంతోటి ఈ మార్పుల కోసం ఈ హడావుడి అంతా చేయడం చాలా హాస్యాస్పద మనిపించింది నాకు.

ఇంతలో ''లంచ్''కి పిలుపు వచ్చింది.

## 4

''లంచ్'' పూర్తి చేసుకొని ఆపసోపాలు పడుతూ తిరిగి ఆసీనులయ్యారు డెలిగేట్సు అందరూ మీటింగ్‌హాల్లో.

తిరిగి స్టేజిఎక్కి — ''ఇప్పుడు మీలో ఎవరైనా ఏమైనా మాట్లాడ దల్చుకుంటే మాట్లాడవచ్చు'' — అంటూ ఆహ్వానించాడు శంకరన్ హుందాగా.

డెలిగేట్సందరూ ఒకరి మొఖాలొకరు చూసుకుంటున్నారేగాని ఎవరూ లేవలేదు మాట్లాడడానికి. నేను ప్రొద్దుటే గ్రహించాను వచ్చిన డీలర్లందర్కి శంకరన్ అంటే చచ్చే భయమనీ, అతనికి ఎదురుచెప్పే సాహసం వాళ్ళలో ఎవరికీ లేదనీను. ఇప్పుడు నా ఊహలు నిజమయ్యాయి.

కాసేపు అటూ ఇటూ చూసి మెల్లగాలేచి చివరకు నేనే నిల్చున్నాను.

''శంకరన్‌గారు తమకొత్తఫాన్‌ను గురించి చాలా గొప్పగా చెప్పారుగాని నాకు మాత్రం అందులో అంత గొప్పతనమేమీ కనిపించడం లేదు''—

అప్పటికే శంకరన్ ముఖంలో రంగులు మారాయి. ''ఒక్కనిమిషం! మీరు ఏకంపెనీ తరపున వచ్చారో తెలుసుకోవచ్చా?''—అంటూ అడ్డుపడ్డాడు.

చెప్పాను నేను.

''ఓ! అలాచెప్పండి. వ్యాపారంలో వెనక బడి పోతున్న డీలర్లందరూ దానికి కారణం ఉత్పత్తిదారులే అని ఉడికిపోవడంమామూలే. సరే! కానివ్వండి. మీరు చెప్పదల్చుకున్న దేదో చెప్పండి''—అన్నాడు పెద్దగా నవ్వుతూ.

డెలిగేట్సులోకొందరు శృతికలిపారా నవ్వుకి.

నా కోపం కట్టు తప్పింది.

''మీ వ్యాఖ్యానాలు మితి మీరుతున్నాయని తెలియజేయడానికి చాలా విచారిస్తున్నాను. మీరు అంత గొప్పగా పొగుడుతుంటున్న ఈ కొత్త ఫాన్‌లో లోపాలు కొల్లలు. వాటిని ఆధారాలతో ఋజువుపర్చగల అర్హతా, అను భవం నాకు ఉన్నాయి. అవి విని అర్థంచేసుకో గల సాంకేతిక పరిజ్ఞానం మీకు ఉన్నదా లేదా అన్న విషయం నాకు తెలియదు. అది ధృవ పరిస్తే నేనా విషయం మాట్లాడతాను. లేదా ఈఫాన్ డిజైన్ చేసిన ఇంజనీరుని ఇక్కడికి పిలిపిస్తే నేను చెప్పదల్చుకున్నదేదో ఆయనకే చెపుతాను'' అంటూ కూర్చున్నాను ఉద్రేకంగా.

శంకరన్ ముఖం ఎర్రగా కందగడ్డలా అయిపోయింది. కోపంతో ఊగిపోతూ— ''నన్నిలా అవమానపర్చడానికి నీకెన్నిగుండెలు? మీ కంపెనీ ఏజన్సీని ఈ నిమిషంలో రద్దు చేసేస్తాను''—అన్నాడు గట్టిగా.

''థాంక్యూ వెరీమచ్! మీరు అంతకన్నా గొప్ప సహాయాన్ని మా కంపెనీకి చెయ్యలేరు.''—అని నేను అంతకన్నా గట్టిగా సమాధానంఇచ్చి హాలు నుండి బయటకు నడిచాను.

అనుకోని ఈ పరిణామాలకు విస్తుపోయి అలాగే కూర్చుండిపోయారు డెలిగేట్లందరూ.

## 5

నాగది చేరుకొని తాపీగా ఆలోచిస్తేగాని నాకు తెలిసిరాలేదు నా ప్రవర్తనలోని మూర్ఖత్వం. 'హిల్‌మెన్' ఫాన్సు మా కంపెనీ ఏజన్సీలన్నింటిలోకీ ముఖ్యమైనదీ, పురాతన మయినదీను. ఆ ఏజన్సీ పోయినందుకు మా ప్రొప్రయిటర్సు ఎంతగా బాధపడతారో ఊహించుకుంటూనే హడలిపోయాను నేను. నా ఉద్యోగం ఊడడం ఎలాగూ ఖాయం. దానికి నేను బాధపడను గాని నా తొందర పాటువల్ల కంపెనీ నష్టపడడం నాకు చాలా బాధనిపించింది.

వెంటనే మలహోత్రాకి ఫోన్‌చేసి జరిగిన దంతా వివరించి, అతను వెంటనే శంకరన్‌కి ఫోన్‌చేసి నచ్చజెప్పితే బాగుంటుందనీ, ఏజన్సీ నిలబడవచ్చుననీ సూచించాను. నా వల్ల కంపెనీకి కలిగిన ఈ నష్టానికి ఎంతో విచారిస్తూ నేను నా ఉద్యోగానికి రాజీనామా ఇస్తున్నానని కూడా చెప్పాను.

అంతావిని అతను తాపీగా—''డోన్ట్‌వర్రీ!. వెంటనే బయల్దేరి వచ్చేసెయ్యండి. అన్నీ

(42వ పేజీ చూడండి)

విషయాలూ ఇక్కడ మాట్లాడుకుందాం"— అని ఫోన్ పెట్టేశాడు.

నేను దొరికిన మొట్టమొదటి ట్రైన్ పట్టుకొని మూడవనాటి ఉదయానికి ఆఫీసుకి హాజరవ గలిగాను.

నన్ను చూస్తూనే పెద్దగా నవ్వుతూ "కమిన్ మిస్టర్ రావ్! కంగ్రాచ్యులేషన్స్ ఫర్ ది గ్రాండ్ పెర్‌ఫార్మెన్స్"!— అంటూ ఆహ్వానించాడు మలహోత్రా.

కుర్చీలో కూర్చుంటూనే క్షమార్పణలు చెప్పడం ప్రారంభించాను నేను.

"డోన్ట్ వర్రీ! ఇది చదవండి ముందు" — అంటూ నాకు అడ్డుపడి రెండు కాగితాలు అందించాడు మలహోత్ర.

అందులో ఒకటి నా రాజీనామాను ఆమోదిస్తూ నన్ను రిలీవ్ చేస్తున్నట్టుగా మా కంపెనీ వాళ్లిచ్చినదీ, రెండవది నన్ను మెయిన్‌టెనెన్సు ఇంజనీర్‌గా నియమిస్తున్నట్టు ఒక బొంబాయి ఫాక్టరీవాళ్ళు ఇచ్చినదీను.

"ఏమిటలా చూస్తున్నారు? మొన్నటి తారీఖుతో ఈ కంపెనీకి ఒక రాజీనామా, కిందటి నెలతారీఖుతో ఆబొంబాయి కంపెనీకి ఒక అప్లికేషనూ వ్రాసి ఇవ్వండి" అంటూ హెచ్చరించాడు తెల్లబోయి చూస్తున్న నన్ను మలహోత్రా.

"ఏమిటి సార్ ఇదంతా? నాకు అంతా అయోమయంగా ఉంది"—అన్నాను తిరిగి ఈ లోకంలో పడుతూ.

నవ్వుతూ మొదలుపెట్టాడుమలహోత్రా.

"హిల్‌మెన్ ఫాక్స్ ఏజన్సీ రద్దుచేయించి మీరు నాకు చాలా ఉపకారం చేశారు. అసలు ఆ ఏజన్సీ మీద నా కెపుడూ సదభిప్రాయం లేదు. నేను ఈ కంపెనీలో చేరుతూనే దానిని వదిలి పెడదామని సూచించాను గాని మన ప్రొప్రయిటర్సు దానికి ఒప్పుకోక పోవడంవల్ల అప్పటికి ఊరుకొని, వాళ్లకు కష్టం కలగకుండా ఈ ఏజన్సీ వదలగొట్టుకోవడానికి మార్గమేమిటాఅని ఆలోచన ప్రారంభించాను. అంతలో లభించింది నాకీ అవకాశం. శంకరన్ విషయం, మీ విషయం బాగా తెలిసిన నేను మీ ఇద్దరినీ ఆ కాన్ఫరెన్సు టేబిలు దగ్గర చేరిస్తే ఏమి జరుగుతుందో ముందుగానే ఊహించాను. అందుకే ప్రత్యేకం మిమ్మలని ప్రోత్సహించి పంపించా నక్కడికి. సరిగ్గా నేను ఊహించిన విధంగానే జరిగింది అంతా. వాళ్లంతట వాళ్లే ఏజన్సీ రద్దుచేయడం వల్ల

# జీనియస్

(18వ పేజీ తరువాయి)

ఆవిషయంలో మన ప్రొప్రయిటర్సు ఏమీ చేయలేరిప్పుడు. వెళ్లి బ్రతిమాలడం చిన్నతనంగా భావించి ఊరుకుంటారు. దానికి కారకుడయిన మీరు రాజీనామాచేసి బయటకు తప్పుకోవడంతో వాళ్లకు ఎవరి మీదా ఏ విధమైనచర్యా తీసుకునే అవకాశం కూడా లభించదు. ఇంక మీ విషయమంటారా?— మీరు ఇక్కడ జాయినయిన దగ్గర్నుంచీకూడా పాట పాడుతూనే ఉంటిరికదా ఈ లైను నచ్చడం లేదనీ, తిరిగి ఇండస్ట్రీకి వెళ్లిపోతాననీను. అందువల్లే మిమ్మల్ని ఈ విధంగా ఉపయోగించుకున్నాను. అయితే నాకు మీరు చేసిన ఉపకారానికి ప్రతిఫలంగా మీకునచ్చే ఉద్యోగాన్ని మీకు సంపాదించి పెట్టాను. మీరు మొన్న కలకత్తానుండి ట్రంక్‌కాల్ చేసిన వెంటనే నేను బొంబాయిలోని నా ముఖ్య స్నేహితులకు కొందరికి ఫోన్ కాల్స్ చేశాను. అదృష్టవశాత్తూ మీకు సరిపోయే ఉద్యోగం ఒకటి ఖాళీ ఉండడం, నా రికమెండేషన్‌పై మీకా ఉద్యోగాన్ని ఖాయంచేస్తూ వాళ్ళు ఆర్డర్స్ ఎయిర్ మెయిల్‌లో పంపడంజరిగింది.—బైదిబై వాళ్లకు మనిషి అర్జంటుగా కావాలట. మీరు రేపే బయల్దేరి వెళ్లి జాయినవండి. విష్‌యూ ఆల్ ది బెస్ట్!"— అంటూ చెయ్యి అందించాడు.

"థాంక్యూ! థాంక్యూ వెరీమచ్ సార్! యూ ఆర్ ఎ రియల్ జీనియస్!"—అంటూ చెయికలిపాను హుషారుగా.



పద్మశ్రీ బిరుదు పొందిన శ్రీ కల్లూరి గోపాలరావుగారు. బాంక్ అధికారులలో ఈ బిరుదు పొందినది వీరొక్కరే.

## 6

బయటకువచ్చి ఆఫీసులో అందరి దగ్గరా సెలవు తీసుకోవడం ప్రారంభించాను. అందరూ నా ఉద్యోగం ఊడినందుకు సానుభూతిచూపించడం మొదలు పెట్టారు గాని, నేను నా కొత్త ఉద్యోగం సంగతి చెప్పగానే అభినందించారు.

ఆఖరున డెల్లాదగ్గరకు వెళ్లానుచెప్పడానికి. చాలా బిజీగా ఉంది డెల్లా. నన్ను చూడగానే లేచి,—"సార్! రేపు మధ్యాహ్నం 'లంచ్'కి మీరు మా ఇంటికి రావాలి" అంది ఎంతో ఆప్యాయంగా.

నాకు ఆశ్చర్యం వేసింది.

ఆమెకూ నాకూ ఎప్పుడూ చుక్కెదురే ఆఫీసులో.అటువంటిది ఆమెకింత హఠాత్తుగా నామీద ఆప్యాయతకలగడం ఎందుకో అర్థమవలేదు. నేను ఈ ఆఫీసు వదిలిపెడుతున్నందుకు శని విరగడవుతున్నదని సంతోషిస్తున్నదేమోలే అని సరిపెట్టుకొని తప్పనిసరయి ఒప్పుకున్నాను.

నా కోసం ప్రత్యేకం ఆపూట సెలవుపెట్టి బ్రహ్మాండమయిన విందు ఏర్పాటు చేసింది డెల్లా. ఆ ఏర్పాట్లు నా ఆశ్చర్యాన్ని మరింత పెంచాయి.

"సార్! ఈ విందుచూసి ఆశ్చర్యపడుతున్నారు కదూ మీరు?"—అంటూ ప్రారంభించింది డెల్లా. —"మీరు అమాయకులు. ఒకరి స్వప్రయోజనానికి బలయి ఉద్యోగం పోగొట్టుకున్నారు. అందుకే మీరంటే నాకు జాలివేస్తుంది. అదే ఆప్యాయతగా పరిణమించి ఈ విందు ఏర్పాటు చేయించింది"అంది.

"అదేమిటి డెల్లా! నేను ఇదే జీతంపై ఇంతకన్నా మంచి ఉద్యోగానికి వెళ్తున్నాను. తెలీదామీకు?"— అన్నాను ఆశ్చర్యంగా.

"తెలుసు. ఇంకెవరికీ తెలియని ఇంకొక విషయం కూడా తెలుసు. చెప్పమంటారా?"

"ఏమిటి డెల్లా అది?"

"కిందటి నెలలో డైరక్టర్సు మీటింగు జరిగిందని తెలుసుకదూమీకు? ఆ మీటింగులో మీరు మన ప్రోడక్ట్సుపై తయారు చేసిన రిపోర్టులను చదివి వినిపించాడు మలహోత్రా. చైర్‌మన్ వాటిని మెచ్చుకుంటూ ఎవరు తయారుచేశారని అడగడం,

గబుక్కున నోరుజారి మలహోత్రా మీ పేరు చెప్పేయడం జరిగింది. అప్పటికప్పుడే మీ ఫైలు తెప్పించి నాలుగు ఎడ్వాన్స్ ఇంక్రిమెంట్లు ఇవ్వమని ఆర్డరు వేశారు చైర్మన్. అది నచ్చలేదు మలహోత్రాకి. తనతో ఆలోచనయినా చెయ్యకుండా అప్పటికప్పుడు చైర్మన్ మీ జీతం పెంచేసారంటే ఆయన మీ పనినిచూసి ఎంతో ముగ్ధులయారన్న మాట. ఆయనకు మీపైన అటువంటి సదభిప్రాయం కలగడం సహించలేకపోయాడు మలహోత్రా. అది ఎప్పటికయినా తనకు దెబ్బే అనుకున్నాడు. వెంటనే పథకం వేశాడు మిమ్మల్ని వదుల్చుకోవడానికి. అమాయకంగా ఆ ఉచ్చులో చిక్కుపడిపోయారు మీరు."— అంటూ ముగించింది డెల్లా.

ఆశ్చర్యపోయాను నేను. ఇంత తతంగం జరిగిందా తెరవెనుక ?— విపరీతమైన కోపం వచ్చింది మలహోత్రాపై. వెంటనే వెళ్లి




మృదువైన చర్మం కోసం
పసిపాప నుంచి ఆ కిటుకు పొందండి
జాన్సన్స్* బేబీ పౌడర్

మీ దేహంలోని భాగాలన్నిటికన్న మీ ముఖం పైన చర్మం ఎంతో నాజూకైనది. మీరు వాడే పౌడరు పసిపాప చర్మం లాగే ఎంతో సున్నితంగా, సుకుమారంగా ఉంది, చర్మాన్ని మృదువుగా, సున్నగా, చల్లగా ఉంచగలగాలి. అందుకే జాన్సన్స్ బేబీ పౌడర్. దీనిని అందమైన ఆడవాళ్ళు అంతటా వాడతారు. అందువలన మీరు కూడా మీ చర్మ సంరక్షణ చేయటం కోసం జాన్సన్స్‌ను తప్పని సరిగా నమ్మవచ్చును.

మీ చర్మాన్ని అప్పుడే పుట్టిన పసిపాప
అంత మృదువుగా ఉంచుతుంది

Johnson & Johnson




* Trade Mark
® Johnson & Johnson.

లింటాస్-J & J.4-140 TL

## జీనియస్

దెబ్బలాట పెట్టుకోవాలనిపించింది అతనితో.

అయితే ఆలోచించిచూస్తే అతని ప్రవర్తనలో నాకు తప్పేమీ కనిపించలేదు. అతను ఎంత స్వప్రయోజన పరుడయినా నా ఉద్యోగం ఊడగొట్టి ఊరుకోక వేరే ఉద్యోగాన్ని చూసిపెట్టడం అతని మంచి తనాన్నే చాటుతుందికదా?

ఆమాటే అన్నాను డెల్లాతో.

"ఏమయితే అవనీ డెల్లా. నాకీ ఉద్యోగం మీద ఎప్పుడూ మోజులేదు. అతని స్వప్రయోజనం కోసమయినా నాకు నచ్చిన ఉద్యోగాన్ని ఇప్పించిన మలహోత్రాకి నేనెప్పుడూ కృతజ్ఞుడనే. ఇంత చక్కగా తన సమస్యనూ, నా సమస్యనూ ఒకే దెబ్బతో పరిష్కరించిన అతని మేధాశక్తి అద్వితీయం. లెటస్ సే త్రీ ఛీర్స్ టు ది జీనియస్!" అన్నా లోపల కొంచెం దుఃఖంగానే వున్నది.

తెల్లబోయిన డెల్లా కూడా అంతలోనే తేరుకొని శృతికలిపింది నవ్వుతూ!!


మహాభృంగరాజ్
శిరస్సును చల్లగా వుంచేందుకు
సాటిలేని గుణములను కలిగివున్నది.
భృంగాల్
మహాభృంగరాజ్ హెయిర్ ఆయిల్
కలకత్తా కెమికల్‌వారి నవీన
కర్మాగారంలో నిఖార్సయిన
ఆయుర్వేద ఫార్ములా ప్రకారం
తయారుచేయబడింది.
భృంగాల్
హెయిర్ ఆయిల్ భృంగరాజ్ ఆకుల
సారం, నువ్వుల నూనె మరియు
12 ఇతర ఆయుర్వేద దినుసులతో
కూడినది. ఇవన్నీ శిరస్సును చల్లగా
వుంచుతాయి. వీా శిరోజాలకు నూతన
సత్తువను చేకూర్చుతాయి.




ఖచ్చితమైన ఆయుర్వేద ఫార్ములా
ప్రకారం తయారుచేయబడింది
భృంగాల్
సువాసనలీనే
మహాభృంగరాజ్
హెయిర్ ఆయిల్

CTC-15 TM.


## అవీ ఇవీ అన్నీ

### కోళ్ల పెంపకము

రచన : డాక్టర్ దూది సుబ్బారాయుడు. 52 పేజీలు వెల రెండు రూపాయలు. ప్రతులకు : డాక్టరు డి. సుబ్బారాయుడు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ పౌల్ట్రీ సైన్స్, కాలేజీ ఆఫ్ వెటర్నరీ సైన్స్, తిరుపతి.

కోళ్ల పెంపకం అన్నది వినడానికి చాలా తేలిగ్గా ఉన్నా ఈ పరిశ్రమలో ఎన్నో కష్టనష్టాలుఉన్నాయి. వాటిని అధిగమించి లాభాల్ని సంపాదించడానికి ఎంతో ఓర్పు, నేర్పు ఉండాలి. కోళ్లలోని రకాలు, వాటిని ఒక్కొక్క దశలో ఎలా కాపాడాల్సినదీ వివరంగా రచయిత ఈ పుస్తకంలో విశదీకరించారు. శాస్త్రీయమైన పద్ధతిలో కోళ్ల పెంపకం పరిశ్రమ లాభదాయకంగానే ఉంటుంది. రచయిత పుస్తకం చివర పేజీలతో యిచ్చిన ఏడు ప్రశ్నలకీ అవునని సమాధానం చెప్పగలిగినవారు ఈ పరిశ్రమని స్థాపించి విజయాన్ని సాధించగలరని చెప్పవచ్చు.

### మడత కుర్చీ

అప్పయ్య న్యాయపతి రాఘవరావు రచన మడత కుర్చీ పిల్లల హాస్య నాటిక వెల రూపాయి. పుటలు 24.

### మూడు పెళ్లిళ్లు

బాలన్నయ్య, బాలక్కయ్యలుగా విఖ్యాతిగాంచిన శ్రీ న్యాయపతి రాఘవరావు, శ్రీమతి కామేశ్వరిగార్ల బాలల గేయ నాటికల సంపుటం మూడు పెళ్లిళ్ల మా కార్యాలయం చేరింది. పుటలు 55. వెల 120 పైసలు.

### పిల్లల దొంగ

అప్పయ్య రచనే 'పిల్లల దొంగ' 85 పేజీల బాలల నవల. లోపల కూడా బొమ్మలు గల యీ నవల వెల 180 పైసలు. ఈ మూడు పుస్తకాలకు చిల్డ్రన్ బుక్ సెంటర్, హైదరాబాద్ 27.